క్లుప్తంగా

దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన ఈ మేరకు ప్రస్తావించారు. భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి దేవాలయ పున:నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించి మంజూరు చేయాలన్నారు. దేవాలయంలో ప్రతి ఏడు నిర్వహించే ఉత్సవాలకు ఇతర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై తమ మొక్కులు చెల్లించుకుంటారని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా గిరిజన దేవాలయాల్లో బావోజీలకు ధూప దీప నైవేద్యం పథకం ద్వారా గౌరవవేతనం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన

అడవిదేవులపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ వద్ద ఆటా–పాటల ద్వారా ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ వంటి తదితర పథకాలపై వివరించారు. వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి తరలివచ్చిన ప్రజలను కళారూపాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాకారులు ప్రతాప్, కొండలు, సంధ్యారాణి, వసంత, పుష్ప, దనశేఖర్, శ్రీను, ఇరిగి శ్రీను, ఇందిర ప్రియాంక, ప్రియదర్శిని, లతీఫ్, సైదమ్మ పాల్గొన్నారు.

కారు బోల్తా

కొండమల్లేపల్లి : అడ్డుగా వచ్చిన బర్రెను తప్పించే క్రమంలో ఆకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో కారు బోల్తా పడిన ఘటన శనివారం తెల్లవారుజామున మండలంలోని వర్దమానిగూడెం స్టేజీ వద్ద చోటు చేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన గుత్తి రాములు అనే వ్యక్తి ముగ్గురు స్నేహితులతో కలిసి నేరెడుగొమ్ము మండలం వైజాక్ కాలనీకి వెళ్తుండగా మార్గ మధ్యలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కారులో ఉన్న వారంతా సీటు బెల్టు పెట్టుకోవడంతో వారంతా క్షేమంగా బయటపడ్డారు. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ వీరబాబు తెలిపారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు ఐజాక్, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణరెడ్డి అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని ఆ సంఘం భవనంలో మహాలక్ష్మీ కంటి వైద్యశాల హైదరాబాద్ ఆధ్వర్యంలో పెన్షనర్స్, ప్రభుత్వ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. వైద్యశిబిరంలో 72మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళీ, యూసుఫ్ షరీఫ్,బుచ్చయ్య, పాండరయ్య పాల్గొన్నారు.

పుష్కర ఘాట్ వద్ద కంచె ఏర్పాటు చేయాలి

నాగార్జునసాగర్ : నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న పైలాన్‌కాలనీలోని శివాలయం పుష్కరఘాట్ వద్ద కంచె ఏర్పాటు చేయాలని నాగార్జునసాగర్ పట్టణ టీడీపీ అధ్యక్షుడు బండారు నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డ్యాం దిగువన, ప్రధాన జల విద్యుత్ కేంద్రం సమీపంలో శివాలయం పుష్కరఘాట్ ఉండటంతో అప్పుడప్పుడు వరద ఉధృతి పెరుగుతుందని దీంతో చాలా మంది ఈ ప్రదేశంలో మృత్యువాత పడుతున్నారన్నారు. అయినా ప్రభుత్వం ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. అధికారులు స్పందించి వెంటనే పుష్కరఘాట్ వద్ద కంచెను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

20నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

మిర్యాలగూడ : ఈనెల 20 నుంచి నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. శనివారం స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ పోటీల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రథమ బహుమతి రూ.60వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలుతోపాటు కప్ అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ పేర్లను నిర్వాహకుల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్, నిర్వాహకులు ఎండీ.అబ్రార్, ఇర్ఫాన్, లల్లు, సోను, రప్ప, జియా తదితరులు పాల్గొన్నారు.

ఎండుతున్న పంట పొలాలు

- అప్రకటిత విద్యుత్ కోతలు
- రాత్రిపూట మాత్రమే త్రీఫేజ్ సరఫరా
- ఇబ్బందులు పడుతున్న రైతులు


రాయినిపాలెంలో చివరి భూములకు సాగునీరందక ఎండుతున్న వరిపొలం

మిర్యాలగూడ : వ్యవసాయరంగానికి 24గంటల ఉచిత విద్యుత్ అందజేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వ హామీ అమలులో మాత్రం దానికి భిన్నంగా ఉంది. సాగర్ ఎడమకాల్వ లైనింగ్ పనులను పూర్తిగా ఆధునీకరించామని మేజర్లు, మైనర్లు మరమ్మతులు చేశామని, చివరి భూములకు సైతం నీరు అందుతుందని అధికారులు చెబుతున్నప్పటికీ వాస్తవానికి సాగర్ ఎడమకాల్వ మేజర్ల కింద ఉన్న చివరి భూములకు నీరందకపోవడంతో పంటలు బీడులుగా మారి ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. రైతులు మెట్ట పంటలు వేయాల్సిన భూముల్లో సైతం వరిసాగు చేస్తుండడంతో పంట విస్తీర్ణం పెరిగి నీటి వినియోగం సరిపోవడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జాడలేని 24గంటల విద్యుత్

రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఆ దిశగా అమలు చేయకపోవడంతో దాని జాడే కనిపించడం లేదు. వ్యవసాయానికి రాత్రి వేళల్లో విద్యుత్‌ను అందించడం ద్వారా కరెంట్ ట్రిప్ అవుతుంది. రాత్రి 10గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 8గంటల వరకు విద్యుత్‌ను అందిస్తున్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ ట్రిప్ అవడంతో మరమ్మతులు చేసేవారు లేకపోవడంతో ఆ భూములకు నీరందడం లేదు. గ్రామాల్లో ఉన్న మెకానికల్ ద్వారా మోటార్లను రిపేర్ చేయించుకోవడంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఒకట్రెండు రోజులపాటు విద్యుత్ అందే పరిస్థితి లేకుండాపోయింది. ఇదే సమస్య కాల్వ చివరి భూముల రైతులను కూడా వెంటాడుతుంది.

మేజర్ల కింద 80వేల ఎకరాలు

సాగర్ ఎడమకాల్వ పరిధిలోని పలు మేజర్లు ఉన్నాయి. వీటి పరిధిలో ముల్కలకాల్వ, కిష్టాపురం, వజీరాబాద్, ముక్తల్ బ్రాంచ్ కాల్వలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 80వేల ఎకరాల వరి పంట సాగవుతుంది. దీని కింద సుమారు 20శాతం (16వేల ఎకరాలు) చివరి భూములుగా ఉన్నాయి. ఈ భూములకు సాగునీరందడం లేదు. ఒక్కో మేజర్‌కు 170క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని డిజైన్ చేసినప్పటికీ దానికి అనుగుణంగా 200నుంచి 220క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేస్తున్నారు. అయినా చివరి భూములకు నీరందకపోవడంతో పొట్ట దశలోనే ఎండిపోయి బీడుభూములుగా మారుతున్నాయి.

పగలు కరెంట్ ఇవ్వాలి



నాకు రాయినిపాలెంలో ఏడుకరాలు ఉండగా వరి పంట వేశా. రాత్రి పూట కరెంట్ ఇవ్వడం వల్ల మధ్య మధ్యలో కరెంట్ ట్రిప్ అవుతుంది. పొలాలకు ఒకసారి కరెంట్ ఇవ్వడంతో లోడ్ పెరిగి మోటార్లు కాలిపోతున్నాయి. ఈ మోటార్లు రిపేర్ చేయించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నాం. ఆ లోపు మా పొలాలకు నీరందక ఎండిపోతున్నాయి. రాత్రి వేళల్లో కాకుండా పగటి పూట కరెంట్ ఇస్తే ఇబ్బంది ఉండదు.

– కస్తూరి భాస్కర్, రైతు, రాయినిపాలెం

చివరి భూముల రైతులను ఆదుకోవాలి

మేజర్ల పరిధిలో ఉన్న కాల్వ చివరి భూములకు నీరు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. డిజైన్ ప్రకారం నీటిని విడుదల చేస్తున్న చివరి భూముల వరకు నీరందడంలేదు. రాత్రి సమయంలో కరెంట్ ఇవ్వడం వల్ల రైతులందరూ ఆ సమయంలో నీటిని తమ పొలాలకు మళ్లించుకుంటున్నారు. కాల్వ చివరి భూములకు నీరు పారడం లేదు. చివరి భూములకు నీరందేలా అధికారులు చర్యలు చేపట్టాలి. లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం.

– రాగిరెడ్డి మంగారెడ్డి, జిల్లా రైతు విభాగం సహాయ కార్యదర్శి

14నుంచి జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలు


మాట్లాడుతున్న భూలోకరావు, కర్తయ్యలు

పెద్దవూర : మండలంలోని చింతపల్లి గ్రామంలో దున్న ఇద్దాస్ ఆరాధనోత్సవాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.భూలోకరావు, జి.కర్తయ్య, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్‌కే అబ్బాస్‌లు తెలిపారు. శనివారం మండలంలోని చింతపల్లి గ్రామంలో క్రీడల నిర్వహణ ఏర్పాట్లు, క్రీడాకారిణులకు మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహించటం రాష్ట్రంలో ఇదే తొలిసారి అని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో 18 రాష్ట్రాలకు చెందిన మహిళా కబడ్డీ జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ పోటీలు ఫ్లడ్ లైట్ల వెలుతురులో మ్యాట్‌పై లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మహిళా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహించటానికి జిల్లా కబడ్డీ అసోసియేషన్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్‌లు ముందుకు వచ్చినట్లు తెలిపారు. పోటీలను తన సొంత ఖర్చులతో నిర్వహించటానికి ముందుకు వచ్చిన అబ్బాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ షేక్ అబ్బాస్‌ను అభినందించారు. ఎస్‌కే అబ్బాస్ సహకారంతో రాష్ట్ర, జిల్లా కబడ్డీ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ప్రోకబడ్డీ పోటీల మాదిరిగా, అంపైర్‌లు సైతం వారే వస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా రాష్ట్రాల మహిళా టీంలకు సమాచారం అందించినట్లు, ఈ నెల 13వ తేదీ నాటికి పెద్దవూరకు చేరుకునేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి రూ.లక్ష, ద్వితీయ బహుమతిని రూ.80 వేలు, తృతీయ రూ.60వేలు, చతుర్థ రూ.50 వేలు, ఐదవ రూ. 40వేలు, ఆరవ బహుమతి రూ.30వేలు, ఏడవ బహుమతి రూ.25వేలు, ఎనిమిదో బహుమతి రూ.20వేలు, తొమ్మిదవ రూ.15వేలు, పదవ బహుమతికి రూ.10వేల నగదు బహుమతితో పాటు షీల్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ అర్బన్ : గ్రామ పంచాయతీ కార్మికుల పాదయాత్రను విజయవంతం చేయాలని సీఐటీయూ పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి అన్నారు. శనివారం పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దుచేయాలని, కార్మికులకు పర్మినెంట్ మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు కోసం నిర్వహించే పాదయాత్రలో ప్రతి కార్మికుడు భాగస్వామికావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, బాబునాయక్, గ్రామ పంచాయతీ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ జమీరోద్దీన్, నాయకులు వీరయ్య, బిక్షం, సైదులు, శోభన్‌బాబు, సైదా, కోటయ్య, శ్రీను పాల్గొన్నారు.

ఖాళీ సమయాన్ని క్రీడలకు కేటాయించాలి


యువకులకు క్రికెట్ కిట్లు అందజేస్తున్న సీఐ

నిడమనూరు : యువకులు ఖాళీ సమయాన్ని క్రీడలకు కేటాయించాలని పఠాన్‌చెరువు సీఐ నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. తన సొంత గ్రామం మండలంలోని ముకుందాపురంలో శనివారం నిడమనూరు, అనుముల, తిరుమలగిరి మండలాలకు సంబంధించి ఆరు గ్రామాల యువకులకు క్రికెట్ కిట్లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఖాళీ సమయాన్ని చెడు వ్యసనాలకు వెచ్చించకుండా ఆటలకు, ఇతర మంచి పనులకు వినియోగించుకుని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిడమనూరు మండలంలోని గుంటిపెల్లి, ఎర్రబెల్లి, తిరుమలగిరి మండలంలోని రాజవరం, గరికనాటి తండా, ధన్‌సింగ్ తండా, అనుముల మండలంలో పాలెం గ్రామానికి చెందిన యువకులకు ఆయన క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశ శంకర్, ఓఆప్షన్ మెంబర్ సలీం, మాజీ సర్పంచ్ రాం అంజయ్య, యాదగిరి, సయ్యద్ జాన్, శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, బక్కయ్య ఉన్నారు.

నిరంతరాయంగా సాగునీటిని అందించాలి


అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న శ్రీనివాస్

మిర్యాలగూడ : కాల్వ చివరి భూములకు నిరంతరాయంగా సాగు నీటిని అందించి రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని రాయినిపాలెంలో ఎండిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించి అర్ధనగ్నంగా నిరసన తెలిపి మాట్లాడారు. వ్యవసాయరంగానికి 24గంటల విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం నేడు కరెంట్ కోతలు విధిస్తూ రైతులను ఇబ్బందులపాలు చేస్తుందని ఆరోపించారు. అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయని దీంతో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను రక్షించుకోలేక నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ అమలుకాకపోవడంతో సాగుకు రైతులు తెచ్చిన అప్పులతో వడ్డీభారం పెరిగిపోతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బడ్జెట్‌లో నిధులు కేటాయించి రుణమాఫీ అమలు చేయాలన్నారు. రైతులకు నిరంతరాయంగా 24గంటల విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, మోహన్‌రెడ్డి, కస్తూరి భాస్కర్, రవి, రవి, రాములు, రాములు, కాకునూరి శ్రీను, చిలకల శ్రీను, పోలగాని వెంకటేశ్వర్లు, కాకునరి రమేష్, పెండెం రవి, పోలగాని శ్రీను, రాంసైదులు, గజ్జి శ్రీను, నిమ్మల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.


మార్చి ఒకటి నుంచి గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భగవాన్ నాయక్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మార్చి ఒకటి నుంచి మూడో తేదీ వరకు మిర్యాలగూడలో నిర్వహించే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభల పోస్టర్లను శనివారం మండలంలోని రంగుండ్ల తండాలో ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు మాజీ ఎంపీ, ఆదివాసీ అధికార రాష్ట్రీయమంచ్ జాతీయ నాయకులు బృందా కారత్, జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెయ్యి మంది ప్రజాప్రతినిధులు హాజరవనున్నట్లు తెలిపారు. పోడు భూములకు గ్రామస్థాయిలో తీర్మానం అయిన ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి హక్కు పత్రాలను వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు నరేష్ నాయక్, సంఘం నాయకులు కొర్ర రాజు, రాము, ప్రదీప్, చిట్టిబాయి,హరి పాల్గొన్నారు.

కృష్ణమానస కాలనీలో చోరీ

మిర్యాలగూడ టౌన్ : గుర్తుతెలియని వ్యక్తులు పట్టణ పరిధిలోని కృష్ణ మానస కాలనీలో ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. మిర్యాలగూడ మండల పరిధిలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కృష్ణమానస కాలనీలో నివాసం ఉంటున్న చార్టడ్ అకౌంట్ కొండూరు వెంకటేశ్వర్లు తన తల్లిని ఇంటి వద్ద ఉంచి హైదరాబాద్‌కు వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో ఇంటి కిటికికి ఉన్న బోల్ట్‌లను తీసి ఇంట్లోకి వెళ్లి వెంకటేశ్వర్లు తల్లి పడుకున్నది చూసి బీరువాలో ఉన్న రెండు తులాల బిస్కెట్ బంగారంతో పాటు కొంత నగదును దొంగలించారు. ఈ విషయంను హైదరాబాద్‌లో ఉన్న కుమారుడికి తెలియజేయడంతో వచ్చి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితుడు వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ దోరేపల్లి నర్సింహులు తెలిపారు.


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటగిరి

పండిట్ దీన్‌దయాల్ స్ఫూర్తితో ముందుకు సాగాలి


దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీన్ దయాల్ స్ఫూర్తితో ప్రతీ బీజేపీ కార్యకర్త ముందుకు సాగాలని ఆపార్టీ రాష్ట్ర నాయకుడు సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ నియోజకవర్గ ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, అన్నారు. శనివారం స్థానిక హౌసింగ్ బోర్డులోని బీజేపీ కార్యాలయంలో పట్టణ బీజేపీ శాఖ అధ్యక్షుడు దొండపాటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీన్‌దయాల్ అడుగు జాడల్లో నడవాలన్నారు. దీన్‌దయాల్ అడుగు జాడల్లోనే ప్రధాని నరేంద్రమోదీ పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాణావత్ రతన్‌సింగ్‌నాయక్ బీజేపీ పట్టణ కార్యదర్శులు చిలుకూరి శ్యాం, బంటు గిరి, జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు చలమల సీతారాంరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, కనపర్తి సత్యప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొండేటి సరిత, శేఖర్, జానకిరాంరెడ్డి, రామచంద్రారెడ్డి, బాషా తదితరులు పాల్గొన్నారు.

హమారా ప్రసాద్‌పై రాజద్రోహం కేసు పెట్టాలి

మిర్యాలగూడ అర్బన్ : బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకుడు హమారా ప్రసాద్‌ను దేశంనుంచి బహిష్కరించడంతో పాటు రాజద్రోహం కేసు పెట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరుశురాములు అన్నారు. శనివారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడారు. హక్కుల కోసం, ప్రజా సమస్యల కోసం మాట్లాడిన వారిపై రాజద్రోహం కేసులు పెడుతున్న బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానించేలా మాట్లాడిన హమారా ప్రసాద్‌పై ఎందుకు రాజద్రోహం కేసు పెట్టడంలేదని ప్రశ్నించారు. ఆనాడు 'నేను పుట్టి ఉంటే మరో గాడ్సేను అయ్యే వాడిని' అని అనడం అతడి అహంకారానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా నాయకులు కోడిరెక్క మల్లయ్య, దైద జనార్దన్, పాపారావు, సైదులు, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసులు సత్వర పరిష్కారం


మిర్యాలగూడటౌన్ : మాట్లాడుతున్న ఐదో అదనపు ఇన్‌చార్జ్ జిల్లా న్యాయమూర్తి


దేవరకొండ : లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా జడ్జి జగ్జీవన్ కుమార్

మిర్యాలగూడ టౌన్ : లోక్ అదాలత్ అనేది కేసుల పరిష్కారానికి చక్కటి వేదిక లాంటిదని, లోక్ అదాలత్ తీర్పే అంతిమ తీర్పు అని మిర్యాలగూడ ఇన్‌చార్జ్ ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి బి. తిరుపతి అన్నారు. శనివారం స్థానిక కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. క్షణికావేశం, పాత కక్షలతో గొడవలు పడేవారు, ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్న వారికి న్యాయస్థానాలు లోక్ అదాలత్ ద్వారా రాజీపడే సువర్ణ అవకాశాన్ని కల్పించడం వలన రాజీయో రాజమార్గం లాంటిదని, లోక్ అదాలత్ ద్వారా క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదాలు, బ్యాంకు చెక్‌బౌన్స్‌లు, చిట్‌ఫండ్స్, బీమా, ఎక్సైజ్ కేసులు, రోడ్డు ప్రమాద కేసులు వంటివి లోక్ అదాలత్‌లో పరిష్కరించుకున అవకాశం ఉందన్నారు. చిన్న చిన్న గొడవలు, లావాదేవీలు, రోడ్డు ప్రమాదాల నష్టపరిహారాలు, కుటుంబ తగాదాలు, భార్యభర్తల విషయాల్లో నమోదైన కేసులను కూడా రాజీ కుదుర్చుకోవచ్చన్నారు. ముందుగా మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయమూర్తి తిరుపతికి ఘన స్వాగతం పలికింది. ఈ లోక్ అదాలత్ ద్వారా 205 కేసులు పరిష్కారం కాగా రూ. 4లక్షల 74వేల 267 రీకవరి అయ్యాయి. ఈ కార్యక్రమంలో సినియర్ సివిల్ జడ్జి సీహెచ్ ఆశాలత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. స్వర్ణలత, అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి బీఎస్ఎన్ సుమబాల, రెండో అడిషినల్ జూనియర్ సివిల్ జడి వినుకొండ మాధవి, మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య, లోక్‌అదాలత్ సభ్యులు బట్టు వెంకటేశ్వర్లు, మేక కుమార్‌రెడ్డి, ఎం.మల్లేష్, పి. పరమేష్, జి.సాయికుమార్ యాదవ్, జ్యోతి, లింగయ్య, సీహెచ్ అనిల్‌కుమార్, గంగాధర్, ఏపీపీఓలు కృష్ణ ప్రసన్న, దీపరాణి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మన్నెం మనోహర్‌రెడ్డి, ప్రభుత్వ న్యాయవాదులు లింగంపల్లి శ్రీనివాస్, సకినాల వేలాద్రి తదితరులున్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జగ్జీవన్‌కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ మున్సిఫ్ కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజీ పడదగిన కేసులను కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చునని ఆయన సూచించారు. అనంతరం వివిధ చట్టాలపై ఆయన కక్షిదారులు, ప్రజలకు అవగాహన కల్పించారు. లోక్ అదాలత్‌లో 233క్రిమినల్ కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. లోక్ అదాలత్‌లో దేవరకొండ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పి.రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఉల్లం అజయ్,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పి.చెన్నయ్య, దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నెమ్మికంటి రమాశంకర్, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

నిడమనూరు : స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 63కేసులను పరిష్కరించారు. నిడమనూరు కోర్టు పరిధిలోని మండలాలకు సంబంధించి లోక్ అదాలత్‌లో కక్షిదారులు రాజీ పడ్డ కేసులను పరిష్కరించారు. రాజీ చేసిన కేసులతో పాటు జరిమానా కట్టిన కేసులు 126, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 234లు ఉండగా అన్ని కేసులకు సంబంధించి రూ.10లక్షల యాభై వేల వరకు జరిమానా విధించి వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి టీ స్వప్న, సాగర్, హాలియా సీఐలు, ఎస్ఐలు, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న నాగరాణి విక్రం

నాగార్జునసాగర్ : మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీకి చెందిన ఒసుకుల మైసయ్య మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును శనివారం ఆయనకు ఆరో వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రం అందజేశారు. ఈసందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఘనత కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్ట సైదులు, మంద కిశోర్, చిత్రం శ్యాం, వస్కుల కాశయ్య పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలతో రైతులకు ఇబ్బందులు


మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు

కొండమల్లేపల్లి : అప్రకటిత విద్యుత్ కోతలతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ కోతలను అరికట్టి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 24గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నట్లు ప్రకటనలు చేస్తూ క్షేత్ర స్థాయిలో అలా లేదన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాన్ని గ్రహించి రైతాంగానికి 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు రమావత్ జగన్‌నాయక్, రమావత్ రాణిరాజునాయక్, ఉప సర్పంచ్ మంగ్యానాయక్, నాయకులు రమావత్‌సేవానాయక్, చేపూరి కార్తీక్, ఎండి.ఖదీర్, ఈదయ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న చీమ శ్రీనివాస్

మిర్యాలగూడ అర్బన్ : ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో పాల్గొన్న ఆయన మార్చి 12న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మగౌరవ సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉద్యమ కారులు తీవ్రనిరాశలో ఉన్నారని, సంక్షేమ పథకాల్లో 20శాతం ఉద్యమకారులకు కేటాయించాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రవీందర్, వీరస్వామి, డాక్టర్ రాజు, విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, మాలోతు దశరధనాయక్, కళావతి, జావీద్, సైదులు, మాన్యనాయక్ పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : క్రీడలతో స్నేహభావం పెంపొందతుందని తిరులమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి అన్నారు. మహాశివరాత్రి పురస్కరించుకొని మండలంలోని కొంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాంసాని శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ లింగాల మొగలయ్య, బీజేపీ యువ నాయకులు మెండె అనీల్ కుమార్, కోడుమూరి సైదిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయం

దేవరకొండ : హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో 'వాక్ ఫర్ చైల్డ్ టూకే రన్'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో లాలునాయక్, హన్మంతు శ్రీనివాస్ గౌడ్, నీలా రవికుమార్, అన్వేష్‌రెడ్డి, నరేష్, సాయిచంద్ర, రుషి, నవీన్, జయలక్ష్మి, వెంకటేశ్వర్లు ఉన్నారు.


టూ కే రన్‌లో పాల్గొన్న అసోసియేషన్ సభ్యులు